# పశువుల అక్రమ రవాణ, కబేళ తరలింపు నియంత్రణకు కఠిన చర్యలు

**విజయనగరం జిల్లా ఎస్పీ ఎం.దీపిక,**

**నోడల్ అధికారిగా విజయనగరం ట్రాఫిక్ డిఎస్పీ డి.విశ్వనాధ్ ను నియమించిన జిల్లా ఎస్పీ**



**విజయనగరం క్రైమ్, మే 20,మేజర్‌న్యూస్:** విజయనగరం జిల్లాలో పశువుల అక్రమ రవాణ, కబేళాల తరలింపు నియంత్రణకు కఠిన చర్యలు చేపడతామని, పోలీసుశాఖ తీసుకున్న చర్యలను పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా నోడల్ అధికారిగా విజయనగరం ట్రాఫిక్ డిఎస్పీ డి. విశ్వనాధ్ ను నియమిస్తూ జిల్లా ఎస్పీ ఎం.దీపిక, మే 20న ఉత్తర్వులు జారీ చేసారు. జిల్లాలో పశువుల అక్రమ రవాణ, కబేళాల తరలింపు నియంత్రణకు కఠిన చర్యలు చేపట్టనున్నట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు. ఎ.పి. కౌ స్లాటరింగు ప్రొబిషన్ అండ్ ఏనిమల్ ప్రిసర్వేషను యాక్ట్ 1977, ట్రాన్సిపోర్టేషను మిగతా 2లో




నేటి దినపత్రిక

# సూర్య

ఉత్తరాంధ్ర

మంగళవారం
21-5-2024
పేజీలు 4

www.suryaa.com

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం

విజయనగరం
శ్రీకాకుళం


# అధ్వాన రోడ్లతో అవస్థలు

## నరకాన్ని తలపిస్తున్న రహదారులు -పర్యాటకులకు ఇబ్బందులు



**అరకులోయ,మే 20, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర జిల్లాల్లో పర్యాటక కేంద్రంగా వెలుగొందుతున్న ఉమ్మడి విశాఖ జిల్లా పరిధిలోని అరకులోయ ప్రాంతంలో రహదారులు నరకాన్ని తలపిస్తున్నాయి. అరకులోయ కేంద్రం నడిబొడ్డులో ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్డు, పద్మాపురం ఉద్యానవన కేంద్రం రోడ్డు పరిశీలిస్తే ప్రభుత్వం, అధికారులు నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. మండల కేంద్రంలోని వైఎస్ఆర్ జంక్షన్ నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్, పర్యాటక శాఖ మయూరి అతిథి గృహానికి వెళ్లే రహదారి పూర్తిగా మరమ్మతుకు గురై గోతులమయమై చెరువును తలపిస్తుంది. అధికారులు, ప్రజాప్రతినిధులు కనీసం స్పందించ లేదు. సుమారుగా మూడు దశాబ్దాల క్రితం నిర్మించిన ఈ రోడ్డు మరమ్మతుకు గురై పూర్తిగా గోతులమయం కావడంతో ఇటు స్థానికులకు, అటు పర్యాటకులకు, వానచోదలకు నిత్యం అవస్థలు తప్పడం లేదు. చిన్నపాటి వర్షం కురిసినా వాహన చోదకులు ఈ రోడ్డు లో ప్రయాణం చేయాలంటే నానా అవస్థలు పడవలసిన దుస్థితి నెలకొంది. ప్రస్తుతం అరకులోయ ప్రాంతంలో ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తుండటంతో వర్షపు నీటితో నిండి చెరువును తలపిస్తూ అస్తవ్యస్తంగా మారింది. దీంతో, నిత్యం ఈ రోడ్డు గుండా ప్రయాణం చేయాలంటే నరకాయతను పడాల్సిన దుస్థితి నెలకొందని స్థానికులు, పర్యాటకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్డు మార్గంలోనే పర్యాటకశాఖ మయూరి అతిథి గృహం, ఐటిడిఏ గోస్తాని ( వీఐపీ) అతిథి గృహాలకు రాకపోకలు సాగించే ఏ అధికారులు కూడా ఈ రోడ్డు మరమత్తుపై దృష్టి సారించ లేదు. నిరంతరం ఉన్నత స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు మయూరి అతిథి గృహంలోనే బస చేస్తున్నారు. అయినా ఈ రోడ్డుకు మోక్షం మాత్రం కలగలేదు. దశాబ్దం క్రితం అప్పటి గవర్నర్ నరసింహన్ అరకులోయలో సందర్శించినప్పుడు అధికార యంత్రాంగం రాత్రికి రాత్రి నామమాత్రంగా పైపైన రోడ్డు వేసి చేతులు దులుపుకున్నారు. మళ్లీ ఆ రోడ్డు నెలరోజులు తిరక్క ముందే యథాస్థితికి చేరుకోవడంతో ప్రయాణికులకు, వాహన చోదకులకు మళ్లీ పూర్వ స్థితి నెలకొంది. ఈ రోడ్డును మరమ్మత్తు చేసి పూర్తిస్థాయిలో వినియోగంలోకి తెచ్చి పూర్వ వైభవం కల్పించాలని స్థానికులు, పర్యాటకులు, మోటార్ యూనియన్ ప్రతినిధులు, గిరిజన సంఘాల నాయకులు అరకులోయను సందర్శించిన ఉన్నతాధికారులకు, మంత్రులకు విన్నవించినా ఫలితం లేకపోయింది. పర్యాటక సందర్శిత ప్రాంతమైన పద్మావతి ఉద్యానవనం కేంద్రానికి వెళ్లే రోడ్డు కూడా పూర్తిస్థాయిలో శిథిలావస్థకు చేరుకొని గోతులమయమైంది. దీంతో పర్యాటకులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు మిగతా 2లో

## జగదాంబ జంక్షన్ అభివృద్ధి

2 లో **పనులు త్వరితగతిన పూర్తి చేయండి**

# విమానాశ్రయ నిర్మాణాన్ని వేగవంతం చేయాలి

**ఎయిర్‌పోర్టు పనులను పరిశీలించిన రాష్ట్ర చీఫ్ సెక్రటరీ డాక్టర్ కె.ఎస్. జవహర్‌రెడ్డి**



విజయనగరం బ్యూరో మే 20(మేజర్ న్యూస్) : భోగాపురం విమానాశ్రయ నిర్మాణ పనులను వేగవంతం చేసి, నిర్ణీత సమయానికి పూర్తి చేయాలని, రాష్ట్రప్రభుత్వ చీఫ్ సెక్రటరీ డాక్టర్ కెఎస్ జవహర్ రెడ్డి ఆదేశించారు. భోగాపురం అంతర్జాతీయ గ్రీన్ ఫీల్డు విమానాశ్రయ నిర్మాణ పనులను ఆయన సోమవారం పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న ఎయిర్‌పోర్టు టెర్మినల్ భవనం, రన్‌వే, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ సెంటర్ భవనాలు, ఇతర నిర్మాణ పనులను ఆయన సందర్శించారు. ఎయిర్‌పోర్టు ప్లాన్లను పరిశీలించారు. నిర్మాణ పనులకు సంబంధించిన అంశాలను జిఎంఆర్ ప్రతినిధులు వివరించారు. ఇప్పటివరకు జరిగిన పనులపట్ల జవహరరెడ్డి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ మిగతా 2లో

## బాధితుల వైపు నిలబడితే..

# కేసులు కడతారా?

**పోలీసుల నోటీసులపై మండిపడిన బీజేపీ ఉత్తర ఎమ్మెల్యే అభ్యర్థి విష్ణుకుమార్ రాజు**



విశాఖపట్నం, మే 20: రక్తాల తో తన వద్దకు వచ్చిన బాధితుల వైపు నిలబడితే కేసులు కట్టి నోటీసులు అందిస్తారా అంటూ పోలీసులపై మాజీ ఎమ్మెల్యే కూటమి నార్త్ అభ్యర్థి విష్ణుకుమార్ రాజు మండి పడ్డారు. కంచరపాలెం బర్మా క్యాంప్ నూకాలమ్మ ఆలయం సమీపం లోని సుంకర ధనలక్ష్మి, ఆమె కుటుంబ సభ్యులపై లోకేష్ దాడి చేసిన విషయం రాజకీయ రంగు పులుము కుని వివాదాస్పదంగా మారిన విషయం తెలిసిందే. వ్యక్తిగత గొడవలను రాజకీయం చేస్తూ ప్రచారం చేశారని రెండు ప్రధాన మీడియాలపై, బాధితులతో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడిన విష్ణుకుమార్ రాజుపై పోలీసులు కేసులు నమోదు చేసిన సంగతి విధితమే. ఈ నేపథ్యం లో విష్ణుకుమార్ రాజు సోమవారం ఉదయం కంచరపాలెం పోలీస్ స్టేషన్ కు చేరుకొని 41 ఏ నోటీసులు అందుకున్నారు.

## అంతర్మధనంలో ఇది పార్టీలు..

# విజయాల కోసం ఎదురుచూపులు...

**ఇది బొబ్బిలి నియోజకవర్గ అసెంబ్లీ పరిస్థితి .**



**తెర్లాం, మే 20, మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో బొబ్బిలి అసెంబ్లీ పరిధిలోని ఇరు పార్టీ నాయకులు కార్యకర్తలు అంతర్మధనం లో మునుగు తేలి తున్నారు .దేశం పార్టీ జనసేన బిజెపి కూటమి నాయకులు కార్యకర్తలు అలాగే వైసిపి నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు తమ అభ్యర్థుల విజయాల కోసం ఎదురుచూపులు చూస్తూ క్షణక్షణం వారిని ఉత్కంఠం రేపుతోంది. 2019 ఎన్నికల్లో బొబ్బిలి స్థానాన్నించి ప్రస్తుత ఎమ్మెల్యే సంభంగి వెంకట చిన్నప్పలనాయుడు కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే .మంచి ప్రజానాయకుడిగా రైతుబిడ్డగా పేరు తెచ్చుకున్నారు .నూతన ప్రభుత్వ ఏర్పాటులో ప్రోటైమ్ స్పీకరు గా జగన్మోహన్ రెడ్డి నియమించి అందరూ మన్ననల పొందిన ప్రజా నాయకుడు అనిపించుకున్నారు. ఈ ఐదేళ్లలో ప్రభుత్వ హయాంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములై విజయభావట ఎగిరివేశారు . అతని పనితీరును మెచ్చుకొని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరల బొబ్బిలి అసెంబ్లీ నుంచి సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేయడానికి అవకాశం కల్పించారు. అతని సహనం కాయ కష్టం మరల అతని విజయానికి దోహదం కానుంది అని ఆ పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు ప్రగాఢ నమ్మకం ఉన్నాట్టుగా తెలుస్తోంది .ఇది ఎలా ఉండగా బొబ్బిలి సంస్థానా దీసులు మాజీ మంత్రి ఆర్వీ సుజీకృష్ణ రంగారావు రంగ ప్రవేశంలో బేబీ నాయన పాత్ర ఎనలేనిదని చెప్పవచ్చు.. అయితే 2024 లో బొబ్బిలి నుంచి ఉమ్మడి పార్టీ కూటమి అభ్యర్థి బేబీ నాయన బొబ్బిలి అసెంబ్లీ స్థానానికి పోటీ చేశారు. ఈయన ఆబాల మిగతా 2లో

# స్ట్రాంగ్ రూం తనిఖీ చేసిన రిటర్నింగ్ అధికారి




**పాడేరు, మే 20, మేజర్‌న్యూస్:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలను అరకు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్ సోమవారం తనిఖీ చేసారు. అరకు అసెంబ్లీ నియోజక వర్గం, ఇవి ఎం లను భద్రపరిచిన గదులను పరిశీలించారు. అక్కడ ఏర్పాటు చేసిన సిసి కెమరాలు సక్రమంగా నిరంతరం పని చేసేలా చూడాలని ఆదేశించారు. గదులకు వేసిన సీళ్లను పరిశీలించారు.భద్రతా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండి పర్యవేక్షించాలని ఆదేశించారు. ఇతరులు డిగ్రీ కళాశాల ప్రాంగణంలోకి ప్రవేశించకుండా నియంత్రించాలని ఆదేశించారు. అనంతరం లాగ్ బుక్ లో సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా జరగాలి

**విజయనగరం బ్యూరో, మే 20, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికలు ఎంత ప్రశాంతంగా జరిగాయో అదే విధంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ కూడా సజావుగా జరగాలని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈరోజు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేవలం రాజకీయాలే తప్ప సిద్ధాంతపరంగా ఇబ్బందులకు గురి చేసే స్వభావం తమది కాదని అన్నారు. కూటమి అభ్యర్థులు అపోహలకు పోయి పోస్టల్ బ్యాలెట్ తరలింపులో ఏదో జరిగిపోయినట్లు మాట్లాడుతున్నారని అన్నారు. దీంతో అధికారులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఉన్నారన్న అపవాదు తొలగినట్లయిందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. బేలట్ బాక్సులు తరలింపు సమయంలో మిగతా 2లో



# కౌంటింగ్ ఏర్పాట్లు పక్కాగా ఉండాలి

**-పటిష్టమైన భద్రత మధ్య కౌంటింగ్ జరగాలి-లూజు పెట్రోల్ విక్రయించరాదులి**

**-అధికారులను ఆదేశించిన జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజిర్ జిలాని సమూన్**

**శ్రీకాకుళం, మే,20 మేజర్‌న్యూస్:** కౌంటింగ్ ఏర్పాట్లు పక్కాగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజిర్ జిలాని సమూన్ అధికారులను ఆదేశించారు. కౌంటింగ్ రోజున పటిష్ఠమైన భద్రత ఉండాలన్నారు. కౌంటింగ్ ఏర్పాట్లపై కలెక్టర్ చాంబర్ లో జిల్లా ఎస్పీ జి.ఆర్. రాధికతో కలసి సోమవారం ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల దృష్ట్యా జిల్లాలో 144 సెక్షన్ కొనసాగాలన్నారు. ఎన్నికల కోడ్ అమలు కొనసాగించాలన్నారు. డియస్పీ లు రెండు కో ఆర్డినేషన్ సమావేశాలు నిర్వహించాలని మిగతా 2లో



# ఎన్నికల కౌంటింగ్ కొరకు పటిష్ట చర్యలు

**అమలులో 144 సెక్షన్, 30 పోలీస్ యాక్ట్ - విశాఖపట్నం రేంజ్ డీఐజీ విశాల్ గున్ని ఐపీఎస్.**

**అనకాపల్లి, మే 20, మేజర్ న్యూస్:** అనకాపల్లి జిల్లాలో అనకాపల్లి పార్లమెంట్, 6 అసెంబ్లీ సెగ్మెంట్స్ కు (చోడవరం, మాడుగుల, అనకాపల్లి, ఎలమంచిలి, మిగతా 2లో






## కాలుష్య నియంత్రణకు

# నగర ప్రజలు సహకరించాలి

**- జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ**

**విశాఖపట్నం, మే 20 మేజర్‌న్యూస్:** కాలుష్య నియంత్రణకు నగర ప్రజలు సహకరించాలని జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన తమ క్యాంపు కార్యాలయం నుండి జివిఎంసి ప్రధాన కార్యాలయానికి సైకిల్ పై చేరుకొన్నారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ నగరంలో కాలుష్యం విపరీతంగా పెరుగుతున్న దృష్ట్యా కాలుష్య నియంత్రణకు జివిఎంసి యంత్రాంగం వారంలో ఒకరోజు ప్రజా రవాణాలను ఉపయోగించాలనే నిర్ణయం మేరకు జివిఎంసి అధికారులు, ఉద్యోగులు ప్రజా రవాణాలను ఉపయోగిస్తున్నారన్నారు. ఎకో-వైజాగ్ అభివృద్ధి నేపద్యంలో ఎకో-జీరో పొల్యూషన్ కార్యక్రమాలలో భాగంగా నగర పర్యావరణ పరిరక్షణకు కాలుష్య నియంత్రణకు జివిఎంసి అనేక మిగతా 2లో



## పశువుల అక్రమ రవాణ, కబేళ తరలింపు నియంత్రణకు కఠిన చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

ఆఫ్ యానిమల్ రూల్స్ 1978, ట్రాన్స్‌పోర్టేషన్ ఆఫ్ యానిమల్స్ (అమెండమెంట్) రూల్స్ 2001 మరియు స్లాటర్ హౌస్ రూల్స్ 2001ను పాటిస్తూ, ప్రివెన్షన్ ఆఫ్ క్రూయల్టీ టూ యానిమల్స్ 1960 చట్టంను కఠినంగా అమలు చేసేందుకు ట్రాఫిక్ డిఎస్పీ డి. విశ్వనాథ్ ను నోడల్ అధికారిగా వ్యవహరించనున్నారు. పశువుల అక్రమ రవాణ మరియు కబేళా తరలింపు నియంత్రణకు ప్రతీ పోలీసు స్టేషను అధికారి చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. పశువుల అక్రమ రవాణకు సంబంధించిన సమాచారంను సంబంధిత పోలీసు అధికారులకు లేదా నోడల్ అధికారి అయిన విజయనగరం ట్రాఫిక్ డిఎస్పీ శ్రీ డి.విశ్వనాథ్ ఫోను నంబరు 9121109406 కు అందించాలని ఒక ప్రకటనలో ప్రజలను జిల్లా ఎస్పీ ఎం. దీపిక కోరారు.

## ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా జరగాలి

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు తనకు వర్తమానం అందించారని అయితే భద్రపరిచిన బ్యాలెట్ బాక్సులు తరలించే కేంద్రానికి తాను వెళ్లే అవకాశం లేకపోవడంతో ఏజెంట్లుగా మామిడి అప్పలనాయుడు, ఈశ్వర్ కౌశిక్ ను పంపించడం జరిగిందన్నారు. ఈ విషయంలో ఎటువంటి అపోహలకు తావు లేదన్నారు. ఇన్నేళ్ల రాజకీయ జీవితంలో ఎటువంటి ఇబ్బందులు కలుగజేయలేదన్నది గ్రహించాలన్నారు. 40 ఏళ్లుగా రాజకీయాలు చేస్తున్న తన జీవితంలో గెలిచిన సంఘటనలు ఉన్నాయి, ఓటమి చెందిన సంఘటనలు ఉన్నాయని, అంతమాత్రాన రెండు అంశాలను హుందాగానే స్వీకరించామని అన్నారు. అంతేగాని లేకితనమైన రాజకీయాలు ఏనాడూ చేయలేదని అన్నారు. ఏ పదవి చేపట్టిన ఆ పదవికి న్యాయం చేశామని అన్నారు. 2019 నుండి 2024 వరకు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ నగరంలో ఏ సమస్య వచ్చినా వాటిని పరిష్కరించేందుకే అధిక ప్రాధాన్యత ఇచ్చామన్నారు. కరోనా వంటి క్లిష్ట సమయాలలో కూడా ప్రజలకు ధైర్యం చెప్పి అవసరమైన సహాయ సహకారాలు అందించామన్నారు. తమ సొంతానికో, స్వలాభానికో ఏ ఒక్క పని చేయలేదని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియ మొదలైన నాటి నుండి తమపై ఎన్నో ఫిర్యాదులు అధికారులకు అందించారని అయితే తాము మాత్రం ఒకటి రెండు మినహా ఫిర్యాదులు ఎక్కడ చేయలేదని పేర్కొన్నారు. ఓట్లు లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా జరగాలని ప్రతిపక్ష నేతలు కూటమి అభ్యర్థులు ఏ విధంగా కోరుకుంటున్నారో తాము కూడా అదే విధంగా ప్రశాంతమైన వాతావరణంలో లెక్కింపు ప్రక్రియ పకడ్బందీగా జరగాలనే కోరుకుంటున్నామని అన్నారు. ప్రశాంతమైన నగరంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని, అదే విధంగా ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ కూడా ప్రశాంతంగా జరగాలన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో వైసిపి నగర అధ్యక్షుడు ఆశపు వేణు, ఎంపీపీ మామిడి అప్పలనాయుడు, ఫ్లోర్ లీడర్ ఎస్ వి వి రాజేష్, జడ్పిటిసి కెల్ల శ్రీనివాసరావు,మండల పార్టీ అధ్యక్షుడు నడిపేన శ్రీనివాసరావు, జోనల్ ఇన్చార్జిలు బొద్దాన అప్పారావు, ముచ్చు శ్రీనివాసరావు, మారం బాల బ్రహ్మారెడ్డి,మండల పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్య నియంత్రణకు నగర ప్రజలు సహకరించాలి

(మొదటి పేజీ తరువాయి)

అవగాహనాపరమైన కార్యక్రమాలు నిత్యం చేపడుతుందన్నారు. నగరం కాలుష్య నియంత్రణకు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పరిశ్రమల యాజమాన్యాలు, స్వచ్ఛంద సంస్థలు, నగర ప్రజలు సహకరించి వారంలో ఒక్కరోజు ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగించడం వలన విశాఖ నగరంలో కాలుష్యాన్ని పూర్తిగా నియంత్రించగలమని, అందుకు అందరూ సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

## ఎన్నికల కౌంటింగ్ కొరకు పటిష్ఠ చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

పాయకరావుపేట, నర్సీపట్నం) జూన్ 4న ఎన్నికల కౌంటింగ్ జరగనున్న నేపథ్యంలో ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ నిర్వహించుటకు చెయ్యవలసిన కార్యచరణ పై ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని విశాఖ రేంజ్ డీఐజీ విశాల్ గున్ని ఐపీఎస్ అన్నారు. అనకాపల్లి జిల్లా ఎస్పీతో కలిసి శంకరం గ్రామం, కలెక్టరేట్ వద్ద గల ఫ్యూచర్ వరల్డ్ పాఠశాల నందు ఉన్న కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లును సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ఆదేశాల మేరకు జిల్లా ప్రజలందరూ ఎటువంటి ఉల్లంఘనలకు పాల్పడకుండా జిల్లా యంత్రాంగానికి తమ వంతు సహకారం అందించాలని కోరారు. ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ ప్రక్రియ పూర్తి చేయుట తదితర అంశాలపైన / స్ట్రాంగ్ రూము ను సందర్శించి, స్ట్రాంగ్ రూము లో ఈవీఎంలు, వీవీప్యాట్‌ల, కంట్రోల్ యూనిట్ రక్షణకు కేంద్ర బలగాలు, ఆర్మ్ రిజర్వు, సివిల్ పోలీసులతో మూడంచెల భద్రత ఏర్పాట్లును సమీక్షించి ఎన్నికల కౌంటింగ్ రోజు, తదనంతరం ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా తీసుకోవలసిన భద్రత చర్యల గురించి పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. కౌంటింగ్ కి ముందుగానీ, కౌంటింగ్ రోజు గాని, కౌంటింగ్ తర్వాత గాని ఏటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట భద్రత చర్యలు తీసుకుంటున్నామని, కౌంటింగ్ రోజు 144 సెక్షన్, 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉంటుందని తెలిపారు. కౌంటింగ్ ముగిసిన తర్వాత ఎటువంటి ఊరేగింపులు, ర్యాలీలు చేయకూడదని, ఎవరు కూడా గుంపులుగా ఉండకూడదని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించబోమని, అల్లర్లలో పాల్గొనే వారి వాహనాలు సైతం సీజ్ చేస్తామన్నారు. ప్రజలందరూ సంయమనంతో వ్యవహరిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు సహకరించాలని సూచించారు. డీఐజీతో పాటు జిల్లా ఎస్పీ కె.వి.మురళీక్రిష్ణ ఐపీఎస్., అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీఎస్.అప్పలరాజు, ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు పాల్గోన్నారు

## అంతర్మధనంలో ఇది పార్టీలు.. విజయాల కోసం ఎదురుచూపులు...

(మొదటి పేజీ తరువాయి)

గోపాల సైతం అందరిని ఆదరిస్తూ సాయ మందిస్తూ వారి గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని అనడంలో ఏమాత్రం సందేహం లేదు. ముఖ్యంగా నియోజకవర్గ ప్రజలకు తన సొంత నిధులతో తాగునీరు అందించేందుకు బోరు వాహనాలను తరలించి ఎన్నో గ్రామాలకు తాగునీటి సౌకర్యం అందించిన ఘనత ఆయనకు దక్కుతుంది. అనడంలో ఏమాత్రము సందేహం లేదు . నియోజకవర్గ ప్రజలకే కాకుండా జిల్లా యేతర ప్రజలకు ఎన్నో రకాలుగా సాయి మందిస్తూ సేవలు చేస్తూ మంచి మనిషిగా పేరు తెచ్చుకున్న బేబీ నాయనా అందరి గుండెల్లో సుస్థిర స్థానం సపాదించుకున్నారని పలువురు కొని ఆడుతున్నారు. మరి ఈ ఇరువరి అభ్యర్థుల విజయాల కోసం జూన్ 4వ తేదీ వరకు పార్టీ శ్రేణులు కార్యకర్తలు వేచి ఉండాల్సిందే మరి..!

## కౌంటింగ్ ఏర్పాట్లు పక్కాగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. లజిల్లాలో ఉన్న 120 పెట్రోల్ బంకులు నుండి లూజు పెట్రోల్ విక్రయాలు చేయకుండా సంబంధిత యజమానులకు నోటీసులు జారీ చేయాలని డియస్ఓ బి. శాంతి శ్రీ ని ఆదేశించారు. జిల్లాలో వివిధ ప్రాంతాల్లో పండుగలు జరుపుకునే ప్రాంతాల్లో సమూహాలుగా ఉండరాదని స్పష్టం చేశారు. ఆ ప్రాంతాల్లో ఎలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించరాదన్నారు. మందుగుండు సామగ్రి (క్రేకర్లు) విక్రయించకుండా లైసెన్సులు కలిగిన యజమానులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టెక్కలి రిటర్నింగ్ అధికారి, సబ్ కలెక్టర్ నూరుల్ కమర్, అదనపు ఎస్పీ ప్రేమ్ కాజల్, సెబ్ అదనపు ఎస్పీ గంగాధరం, ఆయా నియోజకవర్గాలకు సంబంధించి రిటర్నింగ్ అధికారులు డాక్టర్ భరత్ నాయక్, సి.హెచ్. రంగయ్య, అప్పారావు, లక్ష్మణమూర్తి, సుదర్శన్ దొర, రామ్మోహనరావు, డిఎస్పీలు, తదితరులు పాల్గొన్నారు.

## జగదాంబ జంక్షన్ అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయండి



విశాఖపట్నం, మే 20: మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ జోన్-4 లో గల జగదాంబ జంక్షన్ అభివృద్ధి పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను జీవిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ ఆదేశించారు. సోమవారం ఆయన జగదాంబ జంక్షన్ వద్ద నిర్మాణంలో ఉన్న క్లాక్ టవర్, లేపాక్షి జంక్షన్ అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ పరిశీలనలో ముందుగా జగదాంబ జంక్షన్ క్లాక్ టవర్ ను పరిశీలించి సుందరీకరణ పనులకు తగు సూచనలు పర్యవేక్షక ఇంజనీర్ వినయ్ కుమార్ కు సూచించి త్వరితగతిన మే నెల ఆఖరు నాటికి పూర్తి చేయాలని కమిషనర్ ఆదేశించారు. అనంతరం లేపాక్షి జంక్షన్ వద్ద కాలువ నిర్మాణ పనులను పరిశీలించి, సర్కిల్ అభివృద్ధికి ప్రణాళికలను సిద్ధం చేయాలని, రోడ్డు, సెంటర్ మీడియన్ పనులను వెంటనే పూర్తి చేయాలని పర్యవేక్షక ఇంజనీర్ సత్యనారాయణ రాజును కమిషనర్ ఆదేశించారు.జగదాంబ జంక్షన్ నుంచి పాత పోస్ట్ ఆఫీస్ వరకు అభివృద్ధి చేసిన రోడ్డుకు ఇరువైపులా రోడ్లపై, ఫుట్పాతులపై ఉన్న ఆక్రమణలను వెంటనే తొలగించాలని జోన్-4 టౌన్ ప్లానింగ్ అధికారి వినయ్ ప్రసాద్ కు కమిషనర్ ఆదేశించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో జోన్-4 జోనల్ కమిషనర్ ప్రసాదరావు, కార్యనిర్వాహక ఇంజనీర్ సుబ్బారావు, డిడిహెచ్ దామోదర్ రావు, ఏసిపి ఝాన్సీ లక్ష్మి, ఏఎంఒహెచ్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ లో వుత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు బాలికలదే పై చేయి



లక్కవరపుకోట ఏప్రిల్ మండలం లోని ఎల్ కోట తలారీ గ్రామం లో సోమవారం శ్రీ సత్యవతమ్మ జాతర సందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ లో విద్యార్థులు అధిక సంఖ్య లో ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ పోటీలలో 6 నుంచి పదవ తరగతి ఈ ఏడాది పాసైన వారు పాల్గొనగా మొదటి రెండవ బహుమతులు విద్యార్థినీలు కైవసం చేసుకున్నారు మొదటి బహుమతి యలమంచిలి వైష్ణవి జవహర్ నవోదయ స్కూల్ తాటిపూడి 10 వేలు కైవసం చేసుకోగా రెండవ బహుమతి భోగి వనిత ఏపీ మోడల్ స్కూల్ మదన పురం 6 వేలు గెలుచుకున్నారు అలాగే మూడవ బహుమతి పై యోగేంద్ర శ్రీవిశ్వ స్కూల్ విశాఖపట్నం 5 వేలు నాల్గవ బహుమతి జె ప్రేమ్ కుమార్ జడ్పీ ఎచ్ ఎస్ స్కూల్ ధర్మవరం 3 వేలు 5 వ బహుమతి జె జగదీశ్ రామన్ విద్యామందిర్ 15 వందలు గెలుచుకున్నారు ఈ పోటీలలో పాల్గొన్న 270 మందికి పరీక్షా పాడ్ లు పెన్నులు నిర్వాహకులు వైసీపీ మండల పార్టీ ఆద్యక్షులు అయిన గుమ్మడి సత్యన్నారాయణ వారి అమ్మగారు సత్యవమ్మ జ్ఞాపకార్థం అందజేయగా ఇంకో 15 మందికి 500 రూపాయలు కన్సోలేషన్ బహుమతి క్రింద అందజేశారు ఈ పరీక్షలను పతివాడ సతీష్ కుమార్ పెంటపల్లి వాసు దొడ్డి జగదీశ్ ముమ్మన రమణ వేపాడ ప్రసాద్ మాస్టర్ ల పర్యవేక్షణ లో నిర్వహించారు

# శేష వాహనంపై శ్రీనివాసుడు

### బ్రహ్మాండంగా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు



నరసన్నపేట, మే 20, మేజర్‌న్యూస్: నరసన్నపేట పట్టణంలోని 150 ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీ వెంకటేశ్వర ఆలయంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో భక్తులు విశేషంగా పాల్గొంటున్నారు. ప్రతిరోజు నిర్వహిస్తున్న పూజా కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని స్వామివారి కృపకుపాత్రలు అవుతున్నారు. సోమవారం నిర్వహించిన శేష వాహన సేవలో భక్తులు విశేషంగా పాల్గొని కోలాటాలు వివిధ రకాల నృత్యాలతో స్వామివారి తిరువీధి ఉత్సవాన్ని నిర్వహించారు. వెంకటేశ్వర ఆలయం నుండి స్వామి వారు బయలుదేరిపెద్ద పేట వీధి, ప్రధాన రహదారి, పాత బస్టాండ్ మీదుగా కొనసాగిన తిరువీధి ఆలయానికిచేరుకుంది.దారి పొడవున భక్తులు స్వామివారికి హారతులు అందిస్తూ ఆహ్వానించారు.

# పాము కాటుతో రైతు మృతి

**లక్కవరపుకోట,మే 20, మేజర్‌న్యూస్:**మండలం లోని రంగరాయ పురం గ్రామానికి చెందిన కరెడ్ల చిన్నారావు (56) అనే రైతు పాము కాటుకు గురయ్యి మృతి చెందినట్టు బంధువులు తెలిపారు ఆదివారం 3 గంటల ప్రాంతం లో గడ్డిమేటు నుంచి పశువులకు గడ్డి వేసేందుకు గడ్డి తీస్తుండగా గడ్డిలో అప్పటికె వున్న పాము కాటు వేయిడముతో కుటంబసభ్యులు స్పందించి ఎల్ కోట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళ్లగా అక్కడ ప్రదమ చికిత్స ఆంతరం ఎస్ కోట సి ఎచ్ సి కి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు మృతుడు టీడీపీ మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వర రావు కి సోదరుడు వరుస అవుతారు మరణించిన వ్యక్తి ఎంతో సౌమ్యుడు అని గ్రామస్థులు అంటున్నారు దీనితో గ్రామం లో విషాద ఛాయలు అలముకున్నాయి

## ఇండోర్ స్టేడియంలో 1000 చెల్లించి షటిల్ ఆడుకోవచ్చు.

### -చీఫ్ కోచ్ ఎల్.వి. రమణ.

పరవాడ, మే 20, మేజర్ న్యూస్ మండలంలో గల గొర్లీవానిపాలెం పంచాయితీలో జేఎన్ఎంయుఆర్ఎం కాలనీకి సమీపంలో రాష్ట్ర క్రీడా శాఖ నిధులతో నిర్మించిన ఇండోర్ స్టేడియంలో 1000 కాషన్ డిపాజిట్ చెల్లించి ఆడుకోవచ్చని చీఫ్ కోచ్ ఎల్.వి. రమణ సోమవారం ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. డిపాజిట్ చెల్లించిన తర్వాత ప్రతి నెల 800 మాత్రమే చెల్లించాలని తెలిపారు. గతంలో కాషన్ డిపాజిట్ 2000 వేలు, నెలవారి రుసుము 1000 ఉండేదని ఆ ధరలను లస్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (శాప్) తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కావున స్టేడియం పరిసర ప్రాంతాల క్రీడాకారులు ఈ అవకాశం సద్విని చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 9963177814 నంబర్ను సంప్రదించాలని తెలిపారు. నగదును చెల్లించే ప్రతి క్రీడాకారుడు క్యూఆర్ కోడ్ పద్ధతిలో నేరుగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఖాతాలో జమ చేయవలసి ఉంటుందని తెలిపారు

# అశోక్ గజపతిరాజుని కలిసిన కోళ్ల.

శృంగవరపుకోట. శృంగవరపుకోట నియోజకవర్గం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల లలిత కుమారి దంపతులు సోమవారం మాజీ కేంద్రమంత్రి అశోక్ గజపతి రాజుని, విజయనగరం కూటమి అభ్యర్థి అతిధి గజపతి రాజుని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి ఈ నెల 13న జరిగిన ఎన్నికల సరళి పై వివరించారు. రాష్ట్ర ప్రజలకు ఇక అన్ని మంచి రోజులేనని. తాను విశాఖ ఎంపీ అభ్యర్థి శ్రీ భరత్ భారీ మెజారిటీతో గెలుస్తామని అన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని, నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవుతారని ఈ సందర్భంగా ముచ్చటించారు.

## ప్రభుత్వ కళాశాలలో చేరి నాణ్యమైన విద్యను అభ్యసించాలి

### మండల విద్యాశాఖ అధికారి ఆమెటి తిరుమల ప్రసాద్



రామభద్రపురం మేజర్ న్యూస్ మండల కేంద్రంలో కొత్తగా మంజూరైన ఇంటర్ కళాశాల లో విద్యార్థులు అధిక సంఖ్యలో చేరి నాణ్యమైన విద్యనుఆభ్యసీసలనీమండల విద్యాశాఖ అధికారి ఆమెటి తిరుమల ప్రసాద్ కోరారు సోమవారం మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో ఈ నూతన కళాశాల ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు మొదటగా ఎంపీసీ గ్రూపులు సీసీ గ్రూపులో ఏర్పాటు చేస్తున్నామని ఒక్కొక్క గ్రూపుకు 40 మంది విద్యార్థులు చేరవలసి ఉందని ఆయన తెలిపారు ఈ కళాశాల చేరి విద్యార్థులకు అనుభూజ లనైన ఉపాధ్యాయులతో విద్యాబోధన అందిస్తున్నామని ఆయన తెలిపారు జూనియర్ కళాశాల లేని పెద్ద హై స్కూలు లో హై స్కూల్ ప్లస్ పేరుతో ప్రభుత్వం జూనియర్ కళాశాల గా ఆఫ్ గ్రేట్ చేసిందని ఈ విద్యా సంవత్సరానికి ఇంటర్ కళాశాల మంజూరు అయిందని తెలిపారు పేద విద్యార్థులకు విద్యకి దూరం చేయకూడదని ఉద్దేశంతో ఈ కళాశాల ఏర్పాటు చేస్తుందని డ్రాప్స్ అవుటసునిరోధించడానికి కూడా అవకాశం ఉంటుందని ఆయన అన్నారు ఇటీవల 10వ తరగతి పాస్ అయిన విద్యార్థులకు ఈ కళాశాల చేరాలని ఆయన సూచించారు దీనికోసం ఆయా గ్రామాల్లో ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఉన్న విద్యార్థులు ఈ కళాశాలలో చేర్పించాలని ప్రధాన ఉపాధ్యాయులకు ఆయన సూచించారు

# త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

సంతబొమ్మాళి, మే 20, (మేజర్ న్యూస్)మండలంలో కూర్మనాథపురం వద్ద సోమవారం పెను ప్రమాదం తప్పింది. మూలపేట పోర్టు పనులు కోసం తిరుగుతున్న బొలెరో వాహనం టెక్కలికి వెళ్తుండగా ఒక్కసారిగా అదుపుతప్పి ఇంటి పైకి దూసుకెళ్లింది. ప్రమాదం జరిగే సమయంలో ఇంటి బయట ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఇంటి ముందు ఉన్న రేకుల షెడ్ మొత్తం ధ్వంసమైంది. సాయంత్రం 4:00 గంటలకు ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు చెప్పారు.దీనితో గ్రామస్తులంతా భయాందోళనకు గురయ్యారు. దీనిపై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.





## విమానాశ్రయ నిర్మాణాన్ని వేగవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

పర్యటనలో జిల్లా జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, ఆర్డిఓ ఎంవి సూర్యకళ, తాశిల్దార్ శ్యామ్ ప్రసాద్, జిఎంఆర్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు లిమిటెడ్ సిఇఓ మనోమయ్ రాయ్, ప్రాజెక్టు హెడ్ బిహెచ్.ఎ.రామరాజు, ఇతర ప్రతినిధులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## అధ్వాన రోడ్లతో అవస్థలు

(మొదటి పేజీ తరువాయి)

పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత - అధికారులు వెంటనే స్పందించి నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డుని వెంటనే మరమ్మత్తులు చేసి వినియోగంలోకి తేవాలని స్థానికులు, పర్యాటకులు డిమాండ్ చేశారు. వర్షాకాలం సమీపించడంతో వాహన చోదకులు, పర్యాటకులు ఇబ్బంది పడకుండా తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## తెగాడ ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు



అనకాపల్లి, మే 19, మేజర్ న్యూస్: రాష్ట్ర విద్యా శాఖ ఆదేశాల మేరకు రెండవ దశ శిక్షణ తరగతుల్లో భాగంగా జిల్లాలోని ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాల తేగాడ నందు ఈ నెల 20, 21 తేదీల్లో సి.బి.ఎస్.ఈ గల ప్రభుత్వ పాఠశాలలలో పని చేయుచున్న ఇంగ్లీషు, జీవశాస్త్రం, సోషల్ ఉపాధ్యాయులకు నిర్మాణాత్మక బోధన, పాఠ్య ప్రణాళికలు పై రెండు రోజులు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని అనకాపల్లి జిల్లా విద్యాశాఖ అధికారిణి ఎమ్ వెంకటలక్ష్మమ్మ తెలిపారు. ఈ శిక్షణకు విశాఖపట్టణం, అనకాపల్లి జిల్లాల నుండి 294 మంది ఉపాధ్యాయులు హాజరఉయ్యారని, శిక్షణా కార్యక్రమానికి బి.విజయ భాస్కర్ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు (పాఠశాల విద్య) అనకాపల్లి వారు సందర్శించి శిక్షణ పొందుచున్న ఉపాధ్యాయులకు పలు సూచనలు ఇచ్చారని అన్నారు. సెంటర్ ఫర్ రీసెర్చ్ ఇన్ స్కీమ్స్ అండ్ పాలసీ ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీడ్ మెంబర్ ( విశ్రాంత ఐఎఎస్) కూడా పాల్గొని పలు సూచనలు చేసారని అన్నారు. ఈ కార్యక్రమములో అనకాపల్లి జిల్లా విద్యాశాఖాదికారిణి ఎం వెంకట లక్ష్మమ్మ, స్టేట్ అబ్జర్వర్ చిరకాల శ్రీలత, కోర్సు డైరక్టర్ పి అప్పారావు, ప్రిన్సిపాల్ మార్తా తిలకం పాల్గొన్నారని ఆమె తెలియజేసారు.

## పేద ముస్లిం పిల్లలకు ఉచితంగా సున్తీ..



అక్కయ్యపాలెం,మే 20 మేజర్ న్యూస్ : పేద ముస్లిం పిల్లలకు ఉచితంగా సున్తీ వైద్య శిబిరం సీరత్ కమిటీ నిర్వహించడం అభినందనీయమని ఉత్తర నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు అన్నారు. ఈ మేరకు స్థానిక దొండపర్తి లోని సింకా గ్రాండ్ హోటల్లో సీరత్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత ( ఖత్నా)సున్తీ వైద్య శిబిరం సోమవారం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగాసీరత్ కమిటీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ లతీఫ్,గౌరవ అధ్యక్షులు హైదర్ ఆలీ సింకా మాట్లాడుతూ పేద ముస్లిం పిల్లలకు ఉచితంగా సున్తీ (ఖత్నా) కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. ఈ సందర్భంగా వారు మీడియా తో మాట్లాడుతూ సుమారు 250 మంది పేద ముస్లిం పిల్లలకు ఉచిత ( ఖత్నా) సున్తీ చేసినట్టు తెలిపారు. ముస్లిం సంప్రదాయం ప్రకారం ఇస్లామిక్ ధర్మంతో ఈ కార్యక్రమం ప్రతి ఏటా నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఇందుకోసం విజయ వాడ నుండి విచ్చేసిన అనుభవిజ్ఞులైన వైద్యులైన డాక్టర్ మౌలాలి వారిచే ఈ ఉచిత వైద్య శిబిరం చేపట్టామన్నారు. కార్యక్రమంలో వైసీపీ మైనార్టీ శాఖ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఐహెచ్ ఫారూఖి, కమిటీ కార్యదర్శి జనాబ్ మెహబూబ్ షరీఫ్, కోశాధికారి ముస్తాక్ అహ్మద్, వ్యవస్థాపకులు షబ్బీర్, మహమ్మద్ రఫీ, మునీర్ ఖాన్, అబ్దుల్ ఆసీఫ్, అహమ్మద్ అలీ, అబ్దుల్ మునీర్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నేత షేక్ బాబ్జి , తదితరులు పాల్గొన్నారు.

## రానున్న సంవత్సరంలో వరి,మొక్కజొన్న, చోడి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు.

### ఏ.పి.మార్కుఫెడ్ ఎం.డి.రైతులకు హామీ.



పద్మనాభం మే20 మేజర్ న్యూస్: మండలంలో మద్దిగ్రామంలో ఉన్న రైతుభరోసా కేంద్రంను సోమవారం రాష్ట్ర మార్కుఫెడ్ ఎం.డి. శేఖరబాబు సందర్శించారు. అనంతరం రైతుభరోసా కేంద్రంలో ఉన్న ఎరువులను పరిశీలించారు. అలాగే సకాలంలో ఎరువులు, విత్తనాలు రైతుభరోసా కేంద్రం ద్వారా అందుతున్నాయా లేదా అని ఆయన రైతులను అడిగి తెలుసు కున్నారు. అయితే రానున్న సంవత్సరంలో పంటలు పక్వానికి 15 రోజుల ముందే వరి,మొక్కజొన్న, చోడి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుకు చర్యలు తీసుకుంటారని ఆయన హామీ ఇచ్చారు. అలాగే ఎరువులు నిల్వలకు గోడౌను ఏర్పాటు చేస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో జె.డి అప్పలస్వామినాయుడు, ఎ.డి.ఎ.విజయప్రసాదు,ఎ.ఈ.ఒ.శ్రీ నివాస్,రైతులు పాల్గొన్నారు.

## ఓం ది నరసన్నపేట టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ నూతన కార్యవర్గం.



నరసన్నపేట మే 20 (మేజర్ న్యూస్ ): నరసన్నపేట పట్టణంలోని ద్విచక్ర వాహన మెకానిక్ లు సత్యవరం జంక్షన్ లో గల సంఘ భవనంలో సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఓం ది నరసన్నపేట టూవీలర్ మెకానిక్ అసోసియేషన్ నూతన కార్యవర్గం అధ్యక్షులు గా కుప్పిలి సోమేశ్వరరావు, ఉపాధ్యక్షులు ఎం .మురళి,సెక్రెటరీ కె. అప్పలరాజు, ట్రెజరర్ ఎ.సుమన్ సాయి ట్రెజరీ టి. వెంకటరమణసాయి సెక్రెటరీ సిహెచ్. రాము ఆర్గనైజర్ సెక్రెటరీగా బాబు ఏకగ్రీవంగా ఎన్నిక కాబడ్డారు. సంఘ పటిష్టతకు సంఘ సభ్యుల సంక్షేమానికి నూతన కార్యవర్గం కృషి చేస్తుందని, సంఘ నియమాలను అనుసరించి ప్రతి ఒక్కరూ కార్యవర్గానికి సహాయ సహకారాలు అందించాలని అధ్యక్షులు కుప్పిలి. సోమేశ్వరరావు, సెక్రటరీ కె.అప్పలరాజు అన్నారు.

## వేసవి విజ్ఞాన శిబిరంలో నీతి కథల బోధనలు



**తె ర్లాం మే 19,మేజర్ న్యూస్:** స్థానిక గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన వేసవి విజ్ఞాన శిబిరం లో నీతి కథల బోధనలు క్విజ్ పోటీలు సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెనాలి రామకృష్ణ కథలు బేతాళ కథలు ఆపదలో పడిన కుందేల కథలు తో పాటు క్విజ్ పోటీలు ఏర్పాటుచేశారు. స్థానిక జెడ్ పి హై స్కూల్ ఉపాధ్యాయులు కె.విస్సూ అతిథిగా హాజరైన సందర్భంగా పిల్లలకు క్విజ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.అలాగే మూడు గ్రూపులగా ఏర్పాటు చేసి కరెంట్ అఫ్ఫైర్స్ మీద చర్చా వేదిక జరిపారు. అలాగే లోకజ్ఞానం పైన పలు రకాల పుస్తకాలు ద్వారా తగిన జ్ఞానం సంపాదించు కోవచ్చు నని గ్రంథాలయ అధికారి సి హెచ్ కృష్ణ మూర్తి అన్నారు. కార్య క్రమంలో వారితో పాటు పాఠకులు విద్యార్థులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రకాల రెవిన్యూ సేవలకు దరఖాస్తు చేసుకోండి

### తహసిల్దార్ రమణారావు



రావికమతం మే 20 మేజర్ న్యూస్ : అన్ని రకాల రెవెన్యూ సేవలకు దరఖాస్తు చేసుకోవాలని తహసిల్దార్ రమణారావు తెలిపారు. సోమవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ ఎన్నికల విధులు లో భాగంగా గత మూడు నెలలుగా రెవెన్యూ పరమైన సేవలో కాస్త జాప్యం జరిగిన విషయం తెలిసిందన్నారు. ఎన్నికలు ముగిసినందున ఇకపై అన్ని రకాల రెవెన్యూ సేవలకు యధావిధిగా దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి జూన్ నెల 4 న ఓట్ల లెక్కింపు వరకు మండలంలో 144వ సెక్షన్ తోపాటు 30 పోలీస్ యాక్ట్ కూడా అమలులో ఉందన్నారు. ఈ కారణంగా రాజకీయ వివాదాలకు, ఘర్షణలకు, ప్రజలు దూరంగా ఉండాలని ఆయన హితవు పలికేరు . ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినందుకు వివిధ రాజకీయ పార్టీల నాయకులతో పాటు మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదం జరిగిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

భీమునిపట్నం, మే 20, మేజర్ న్యూస్ : ద్విచక్ర వాహనంతో ఇంటికి వస్తుండగా రోడ్డు ప్రమాద%శీ% లో వ్యక్తి మృతి చెందాడు. భీమిలి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. భీమిలి గొల్లవీధి కి చెందిన ఏనుగుతల శ్రీనివాసరావు (54) మధురవాడ నుండి తన ద్విచక్ర వాహనంపై భీమిలి వస్తుండగా కృష్ణా కాలనీ వద్ద కుక్క అడ్డం రాగా వాహనం అదుపుతప్పి రోడ్డు పై పడిపోగా తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే స్థానికులు శ్రీనివాస రావు ను ప్రైవేట్ హాస్పిటల్ కు తీసుకు వెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడినికి భార్య, కుమారుడు, కుమార్తె కలరు. కుమార్తెకు వివాహం చేశాడు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు . భీమిలి ఎస్.ఐ. ప్రసాద్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు



పాయకరావుపేట మే 20 మేజర్ న్యూస్:నందమూరి కల్చరల్ యూత్ గౌరవ అధ్యక్షులు చింతకాయల రాంబాబు ఆధ్వర్యంలో పాయకరావుపేట లక్ష్మీ థియేటర్ ఆవరణంలో జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు పాల్గొన్నారు.నందమూరి అభిమానులు సమక్షంలో కేక్ కట్ చేసి తమ అభిమాన హీరోకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్వనాధుని శ్రీను,బత్తిన గోవిందు, మేడిశెట్టి వరహాలు,లొవ కుమార్,నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్‌లో శిక్షణ




పాయకరావుపేట మే 20 మేజర్ న్యూస్:పాయకరావుపేట శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో సోమవారం విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్,మ్యాథ్స్,భగవద్గీత శ్లోకాలు,హిందీ పదాలు,రామాయణ కథలు తదితర అంశాల పై శిక్షణ ఇవ్వడం జరిగిందని గ్రంథాలయ ఇన్చార్జ్ అధికారి వామల లక్ష్మణ్ రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉపాధ్యాయులు ఎస్.సీతారామమూర్తి,వై. అచ్యుతరావు,ఎన్.టి సీతారామమూర్తి,విద్యార్థులు పాల్గొన్నారు.

## తోటపల్లిలో ఘనంగా శ్రీకోదండరామస్వామి కళ్యాణ



**గరుగుబిల్లి, మే20, మేజర్ న్యూస్:** గరుగుబిల్లి మండలం తోటపల్లి శ్రీకోదండరామ స్వామి ఆలయంలో ఆదివారం రాత్రి శ్రీకోదండ రామస్వామి వారి కళ్యాణ మును రుత్వికులు ఘనంగా నిర్వహించారు. వైశాఖశుద్ధ ఏకా దశి నుండి వైశాఖ శు ద్ధపౌర్ణమి వరకు పాంచాణిక దీక్షతో ఆలయ అర్చకులు వి వి అప్పలాచార్యులు ఆధ్వర్యంలో శ్రీకోదండ రామస్వామి వార్షిక కళ్యాణ మహోత్సవాలను ఈనెల 23వతేదీ వరకు నిర్వహిస్తు న్నారు. ఇందులో భాగంగా ఆదివారంరాత్రి శ్రీకోదండ రామస్వామి వారి కళ్యాణమును ఆలయ ప్రధాన అర్చకులు వి వి అప్పలాచా ర్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించామని దేవస్థానం కార్యనిర్వహణ అధికారి వి వి సూర్యనారాయణ వెల్లడిం చారు. ఈవార్షిక కళ్యాణ మహోత్సవములు సందర్భంగా ప్రత్యేక పూజాకార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందని పేర్కొన్నారు. ఈమేరకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించారని ఈవో సూర్య నారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది గంట శ్రీధర్ నాయుడు, పెదారపు పోలిరాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భూలోకమాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిక పంపిణీ

### - స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి - లైన్స్ క్లబ్ సెంట్రల్ ప్రెసిడెంట్ ఫోన్నాడ రవి

**శ్రీకాకుళం, మే 20 మేజర్ న్యూస్:**ప్రజల దాహార్తిని తీర్చడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని, లైన్స్ క్లబ్ సెంట్రల్ ప్రెసిడెంట్ ఫోన్నాడ రవి కుమార్ సోమవారం స్థానిక సూర్యమహల్ పెట్రోల్ బంక్ ప్రాంగణంలో శ్రీ భూలోకమాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిక పంపిణీ కార్యక్రమంలో తెలిపారు. పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ వేసవి ఎండ తీవ్రత ఎక్కువగా ఉందని, ప్రతీ ముఖ్య కూడలిలో మజ్జిక సేవలు అవసరమని, ఇప్పటికే కొన్ని స్వచ్ఛంద సంస్థలు నిర్వహిస్తుండటం హర్షణీయమని ప్రతీ స్వచ్ఛంద సంస్థ ఇందులో భాగమైతే ప్రజల దాహార్తిని తీర్చటంతో పాటు ప్రజలకు అండగా నిలవచ్చన్నారు.

ఈ రోజు శ్రీ భూలోకమాత ఫౌండేషన్ ఫౌండర్ సమీర్, వారి మిత్ర బృందం, సామాజిక సేవకులు శివతేజ ఆలోచనలతో సూర్య మహల్ జంక్షన్ తోపాటు బాటసారుల వద్దకు నేరుగా వెళ్లి మజ్జికను, దాహాన్ని అరికట్టే ఉసిరికాయలను స్వచ్ఛందంగా ముందు వచ్చి అందించటం ఆనందదాయకమని, ఇందులో నేను కూడా భాగమైనందుకు అదృష్టంగా బావిస్తున్నానని, సమీర్ ను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సెంట్రల్ సభ్యులు ఉర్లం. శివతేజ, జిల్లా ఫౌండేషన్ జాడ సాయి, సభ్యులు నంది.ఉమాశంకర్, సాయి, ప్రశాంత్,భాను, సాగర్, శివ, హృద్, అజిత్, బాలు, అజయ్, సతీష్ తదితర మిత్ర బృందం పాల్గొన్నారు.




# నిషేధిత హెచ్‌టి ప్రత్తి విత్తనాలు విత్తు వొద్దు

### మండల వ్యవసాయ అధికారి కే. శిరీష




**బాడంగి, మే 20,మేజర్ న్యూస్:**మండలం లోని ప్రత్తి రైతులు నిషేధిత హెచ్ టి ప్రత్తి(హేర్బీసైడ్ టోలరెంట్ )విత్తనాలు వాడరాదు అని అలా ఎవరైనా హెచ్ టి ప్రత్తి సాగుచేసినచో అట్టి వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని మండల వ్యవసాయ అధికారిని కే శిరీష అన్నారు సోమవారం ఆమె గొల్లాది రైతు భరోసా కేంద్రంలో పత్తి రైతులకు హెచ్ టి ప్రతి విత్తనాల గురించి అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూకేవలం లైసెన్స్ ఉన్న షాప్ ల నుండి మాత్రమే ప్రత్తి విత్తనాలు, పురుగుమందులు, కలుపు మందులు కొనాలని, వాటికీ తగిన బిల్లు లు కూడా రైతులు తప్పనిసరిగా తీసుకోవాలని కోరారు..గ్లయిఫోసెట్ కలుపు మందు నిషేదించడం జరిగింది కావున ఆ కలుపు మందు ని ఎవరు వినియోగించిన, క్రయవిక్రయలు చేసిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని చెప్పారు మండలం లో ఉన్న అన్ని రైతుభరోసా కేంద్రాలలో ప్రభుత్వ రాయితీ 50% పోనుపచ్చిరొట్ట విత్తనాలు జీలుగ 10కిలోలు బ్యాగ్ 440/-కట్టె జనము10కిలోలు440/- పిల్లి పెసర-8కిలోలు -536/- కు అందుబాటులో ఉన్నాయని కావాల్సిన రైతులు సంబంధిత రైతుభరోసా కేంద్రాలు లో డి కృషి విధానం లో బయోమెట్రిక్ వేసి పేమెంట్ చేసి రాయితీ మీద వ్యవసాయ శాఖ అందిస్తున్న విత్తనాలు పొందాలని ఆమె కోరారుఈకార్యక్రమం లో ఆమె తో పాటు గొల్లాది వి ఎ ఎ పి.సతీష్ రైతులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్యునికి అండగా నిపుణ సంస్థ

### - వైద్యశాలకు ఆక్సిజెన్ కాన్సంట్రేటర్ అందజేత
### - ఉచిత వైద్య సేవలు నిరంతరం కొనసాగిస్తాను
### - వైద్యులు కాశీమహంతుల రవి

నరసన్నపేట, మే 20,మేజర్ న్యూస్:పోలాకి మండలం పిన్నింటిపేట గ్రామంలో ఉంటూ ప్రజలకు వైద్య రూపంలో ఉచిత సేవలందిస్తున్న డాక్టర్. రవి కాశీమహంతుల చుట్టుపక్కల ఉన్న సుమారు 18 నుంచి 22 గ్రామాల ప్రజలకు తక్కువ ఖర్చుతో, అదే నిరు పేదలైతే ఏమీ ఆశించకుండా ఉచితంగా వైద్య సేవలు అందించటం విశేషమని నిపుణ సంస్థ ప్రతినిధులు సోమవారం తెలిపారు. పిన్నింటిపేట పరిసర ప్రాంతాల్లో ప్రజల ద్వారా ఈ విషయం తెలుసుకొని, తను చేస్తున్న సేవలను గుర్తించి నిపుణ సంస్థ వినూత్నంగా ఆలోచించి మెరుగైన చికిత్స పేద ప్రజలకు అందించాలనే ఉద్దేశంతో ఆక్సిజెన్ కాన్సంట్రేటర్ ను సోమవారం వైద్యులు రవి కి అందించారు. నిపుణ సంస్థ శ్రీకాకుళం జిల్లాలో నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ మేళాలు, ఏర్పాటు చేయడం, గ్రామాలకు మంచినీరు వాటర్ ప్లాంట్ ఇవ్వడం, తుఫాను బాధిత కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందజేయడం, సుమారుగా ఇలాంటి ఆక్సిజన్ మిషన్స్ ను కొంతమంది వైద్యులను గుర్తించి చాలా సందర్భాల్లో ఇవ్వడం జరిగిందని స్థానికులు ఈ సందర్భంగా తెలిపారు. సహకరించినటువంటి సంస్థ సభ్యులు సుభద్రా రాణి, హర్షా రెడ్డి, అనూష , కార్తీక్ లకు ప్రత్యేక ధన్యవాదాలని వైద్యులు రవి అన్నారు. ఈ సందర్భంగా నిరుపేదల కోసం నిరంతర ఉచిత సేవలను అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బ్రహ్మం, రఘు, అనిల్, రమేష్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# గౌరునాయుడు జ్ఞాపకార్థం గొడుగులు పంపిణీ

### తన తండ్రి జ్ఞాపకార్థం పంపిణీ చేసిన డిఎంఓ డాక్టర్ జగన్మోహనరావు,
### ఆయుర్వేద వైద్యులు డాక్టర్ తెర్లి హేమాక్షిలు



**గరుగుబిల్లి, మే20, మేజర్ న్యూస్:** అందుబాటులో ఉన్నపేదలకు వస్తు, మరియు వస్త్రరూపంలో చేసే దానం కొంతలో కొంతైనా ఆదుకుం టుందని జిల్లా మలేరియా అధికారి (డిఎంఒ) డాక్టర్ తెర్లి జగన్మోహన రావు అన్నారు. తన తండ్రి తెర్లి గౌరునాయుడు (డెప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్) 18వ వర్ధంతి సందర్భంగా సోమవారం సీతానగరం మండలం బూర్జ గ్రామంలో సోదరి మరియు ప్రభుత్వ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ తెర్లి హేమాక్షితో కలిసి పేదలకు గొడుగులు, పళ్ళు, అందజేశారు. ఈసందర్భంగా డాక్టర్ జగన్మోహనరావు , డాక్టర్ తెర్లి హేమాక్షిలు మాట్లాడుతూ తన తండ్రి వర్ధంతి సందర్భంగా ప్రతి సంవత్సరం ఆనవాయితీగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, తనతండ్రి వృత్తి రీత్యా కుష్టు రోగులకు 25 సంవత్సరాలు సేవలందిం చారని వృత్తిలో ఉండగానే స్వర్గస్తులయ్యారని అన్నారు. వృత్తిలో, సేవాభావంలో ఆయన మాకెంతో స్ఫూర్తిదా యకమని అన్నారు. ప్రస్తుత ఎండలు తీవ్రత దృష్ట్యా, రాబోయే వర్షాకాలం దృష్టిలో పెట్టుకుని గొడుగులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపా రు. ఈసందర్భంగా సీజనల్ వ్యాదుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు డాక్టర్ జగన్మోహనరావు, డాక్టర్ హేమాక్షి లు అవగాహన కల్పించారు

# జూనియర్ మోడల్ ఇంటర్నేషనల్ విజేతగా చిహ్నిక

### - ఆంధ్రా ప్రిన్సెస్ కు అభినందనల వెల్లువ

**గాజువాక, మే 20, మేజర్‌న్యూస్:**విశాఖకు చెందిన ఏడేళ్ల చిహ్నిక ఇటీవల కేరళలో జరిగిన జూనియర్ మోడల్ ఇంటర్నేషనల్ పోటీల్లో విజేతగా నిలిచి ప్రిన్సెస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ టైటిల్ ను కైవసం చేసుకుంది. విశాఖ జిల్లాలోని గాజువాక ఉడాకాలనీలో నివాసం ఉంటున్న రాజేశ్ కుమార్, హారిక దంపతుల కుమార్తె చిహ్నిక స్థానికంగా గల ఓ ప్రయివేటు పాఠశాలలో రెండవ తరగతి చదువుతోంది. చిన్నప్పటినుంచీ అన్ని విషయాలలోనూ చురుగ్గా ఉండే చిహ్నికలోని మోడలింగ్ ప్రతిభను గుర్తించిన తల్లిదండ్రులు ఆమెను ఆ దిశగా ప్రోత్సహించారు. దాంతో ఇప్పటికే అనేక పోటీల్లో తన సత్తాచాటి బహుమతులను కైవసం చేసుకున్న చిన్నారి కేరళలో జరిగిన పోటీలలోను తన విజయపరంపరను కొనసాగించింది. బుడిబుడి అడుగులు వేసే వయసులోనే బంగారు కిరీటాలను కైవసం చేసుకుంటున్న చిన్నారి చిహ్నికకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. స్థానిక ప్రజలు, పాఠశాల సిబ్బందితో పాటు పలువురు స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు కూడా చిన్నారిని అభినందిస్తున్నారు. అందులో భాగంగా వైజాగ్ ఫర్ యూ పేరుతో నగరంతో పాటు ఇతర ప్రాంతాల్లోనూ సేవాకార్యక్రమాలను నిర్వహించే డాక్టర్ అట్టాడ అవినాష్ చిన్నారి చిహ్నికను ప్రత్యేకంగా అభినందించారు. భరోసా లిటిల్ హగ్స్ నిరాధార పిల్లల ఆశ్రమంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన చిన్నారిని ప్రోత్సహించిన తల్లిదండ్రుల కృషిని కొనియాడారు.




# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

### ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి వి కిషోర్ వెల్లడ
### ఉదయం పదిగంటల నుండి సాయంకాలం అయిదువరకు సరఫరా నిలుపుదల



గరుగుబిల్లి, మే 20, మేజర్ న్యూస్: పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలోని 132 కెవి సబ్ స్టేషన్ మెయింటినెన్స్ పనులు కారణంగా గరుగుబిల్లి మండలానికి సంబంధిం చి ఉదయం 10గంటలనుండి సాయంకాలం అయిదు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపు దల చేయడం జరుగుతుందని పార్వతిపురం మన్యం జిల్లా విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి వి కిషోర్ తెలిపారు. మంగళవారం ఉదయం పదిగంటల నుండి 132 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ మెయింటి నెన్స్ పనులు చేపట్టనున్నా మన్నారు. ఈమేరకు ఉదయం పదిగంటల నుండి సాయంకాలం అయిదుగంటలవరకు విద్యుత్ సరఫరాను నిలుపుదల చేయనున్న నేపథ్యంలో వినియోగదారులు ఈవిషయమును గమనించాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిషోర్ కోరారు. గరుగుబిల్లి మండలానికి సంబంధించి ఉదయం పదిగంటల నుండి సాయం కాల%శీ% అయిదు గంటలవరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

## శిశువులను చెత్త కుండీల్లో, వీధి కాలువల్లో పడేసి వారి భవిష్యత్తు ను నాశనం చేయొద్దు.

### .... కేసలి అప్పారావు



విజయనగరంబ్యూరో, మే 20,మేజర్‌న్యూస్:విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో ఈ వారం రోజుల్లో ముగ్గురు శిశు వులను వీధి కాలువల్లో, చెత్త కుండీలలో వేసి వారి బంగారు భవిష్యత్తు ను నాశనం చేయడం చాలా దురదృష్ట కరమని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు తెలిపారుఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ యువత కొన్ని ప్రత్యేక పరిస్థితులు వలన , దురలవాట్లు, చెడు స్నేహాలు వలన గర్భం దాల్చి , ప్రసవించి జన్మనిచ్చిన శిశువును తమ నుండి దూరం చేసుకోవడానికో, వదిలించుకోవడానికి దారుణంగా నిర్మానుష్యంగ ఉన్న ప్రదేశాలు, వీధి కాలువల్లో, పొదల్లో,చెత్త కుండీలలో వేయడం జరుగుతుందని తెలిపారు.ఎవ్వరికైనా పిల్లల పెంపకం,పోషణ,రక్షణ,సంరక్షణ కోసము ఇబ్బందికర పరిస్థితులు తలెత్తినట్లు ఐతే ఏటువంటి శిశువులను ,బాలలను ప్రభుత్వ నియమ నిబంధనలు మేరకు వారి అధీనంలోకి తీసుకొని వారికి పూర్తి స్థాయిలో రక్షణ, సంరక్షణ కల్పించి మంచి బంగారు భవిష్యత్తు కల్పిస్తుందని తెలిపారు.అంతేకాకుండా ఇటువంటి శిశువులు కోసము జిల్లా కేంద్రాల్లో ప్రభుత్వ ఆసుపత్రిలో ఊయల ను ఏర్పాటు చేయడం జరిగిందనీ, ఆ ఊయలలో ఇటువంటి శిశువులను వేసినట్టి అయితే ఆ లు శిశువులను ప్రభుత్వాధికారులు బాలల సంరక్షణ కేంద్రాలు లో ఉంచి దత్తత ఇవ్వడం జరుతుందని, వదిలి వేయబడిన వారి యొక్క వివరాలను కూడా గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. జరుగుతున్న ఇటువంటి దురదృష్టకర సంఘటనలు నేపథ్యంలో స్థానికంగా ఉండే అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, సచివాలయం సిబ్బందికి గర్భిణీ స్త్రీలు గర్భం ధరించిన దగ్గర నుండి ప్రసవించి తమ స్వస్థలానికి చేయూకున్న అంతవరకు నిశితంగా పరిశీలించి నిరంతరం పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.రాష్ట్రంలో వేల మంది కుటుంబాల్లో పిల్లలు లేక దత్తత కోసము దరఖాస్తు చేసుకొని ఎదురు చూస్తున్నారనీ, ఏటువంటి కుటుంబాలకి ఇటువంటి ఈ పిల్లలను వారికి దత్తత ఇచ్చి వారికి సహాయం చేసిన వారం అవుతామని తెలిపారు.ఈ జరిగిన సంఘటనలు పై పోలీసు అధికారులు విచారణ చేపడుతున్నారని తెలిపారు.మళ్ళీ పునరావృతం కాకుండా విస్తృతంగా గ్రామ స్థాయి నుండి అందరికీ అవగాహన కార్యక్రమాలనుచేపట్టడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు.

## భూమి సత్తువ చేసి నాణ్యమైన పంటల వేయాలి

### - మండల వ్యవసాయ అధికారిణి కాంతమ్మ



దేవరాపల్లి, మే 20 మేజర్ న్యూస్ : ఖరీఫ్ 2024 సీజన్ సంబంధించి తొలకరి వర్షాలు పడుతున్నా తరుణంలో వరి పంటతో పాటు ఇతర పంటలు వేసే ముందు ప్రతి రైతు తమ భూమి సత్తువ పెంచుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి ఎల్. వై కాంతమ్మ స్థానిక విలేకరులతో సోమవారం ఆమె మాట్లాడారు. భూమి సత్తువ పెంచడం వల్ల మంచి నాణ్యమైన పంట, నాణ్యమైన దిగుబడి పొందడానికి అవకాశం ఉంటుందన్నారు. దీనివలన ఎరువులు వాడకం తగ్గుతుందన్నారు.ఎరువుల వల్ల పంట నాణ్యత బాగా తగ్గి పోవడమే కాకుండా పంట పురుగుల బారిన పడి రైతుకు ఖర్చు పెరగడం, పచ్చిరొట్ట విత్తనాలు విత్తనాలు వేయడం వల్ల రైతుకు డబ్బులు ఖర్చు తగ్గుతుందని, అలా భూమి సత్తువ, నాణ్యమైన పంట, నాణ్యమైన దిగుబడి పొందాలన్నారు. జిలుగ 10 కేజీల బస్తా పూర్తి ధర - 880 రూపాయలలో ప్రభుత్వ సబ్సిడీ పోగా రైతు కట్ట వలసిన ధర - 440 రూపాయలు, జనుము 10 కేజీల బస్తా పూర్తి ధర - 880 రూపాయలలో ప్రభుత్వ సబ్సిడీ పోగా రైతు కట్ట వలసిన ధర - 440 రూపాయలు, పిల్లి పెసర 8 కేజీల బస్తా పూర్తి ధర - 1072 రూపాయలలో ప్రభుత్వ సబ్సిడీ పోగా రైతు కట్ట వలసిన ధర - 536 రూపాయలు, స్థానిక గ్రామ రైతు భరోసా కేంద్రంలో ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ముందుగా డబ్బులు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ప్రతి రైతు బాధ్యతగా ఆలోచించి పచ్చిరొట్ట విత్తనాలు వేసి భూమి సత్తువ పెంచి నాణ్యమైన పంట, నాణ్యమైన దిగుబడి పొందాలని ఆమె కోరారు.

# విడిగా పెట్రోల్ అమ్మితే చర్యలు

### సమయమనంతో ఉండాలని వైసిపి నాయకులకు సూచన.




**జి.మాడుగుల,మే 20, మేజర్‌న్యూస్:**మండలంలో ఎవరైనా పెట్రోల్ ను విడిగా బాటిల్ లలో అమ్మితే అలాంటి వారి పై చర్యలు తీసుకుంటామని జి.మాడుగుల సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ హెచ్చరించారు. సోమవారం మండలంలోని కులుపాడు గ్రామంలో ఆయన గ్రామస్తులతో మాట్లాడారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జూన్ 4 వ తేదీన కౌంటింగ్ ప్రక్రియ పూర్తి అయ్యే వరకు గ్రామాలలో ఎవరు పెట్రోల్ విడిగా అమ్మరాదని, ఈ ఆదేశాలు ఎవరు అతిక్రమించిన చర్యలు తప్పవని ఆయన అన్నారు. మండలంలోని ఐటీడీఏ ద్వారా నిర్వహిస్తున్న పెట్రోల్ బంక్ నిర్వాహకుడు కొండబాబు ను సైతం పై తెలిపిన విషయం వివరించారు.పెట్రోల్ బంక్ లో వాహనాలకు మాత్రమే పెట్రోల్, డిజల్ అమ్మలని, విడిగా ఎవరికి బాటిల్ లో కానీ, క్యాన్ లలో పెట్రోల్ అమ్మారాదని ఆయన సూచించారు. అలాగే ఎన్నికల కౌంటింగ్ పూర్తయ్యే వరకు సంయమనం పాటించాలని మండలంలోని వైసిపి నాయకులను స్టేషన్ లో పిలిపించి సూచించారు. ఏ గ్రామంలో కూడా అల్లర్లు జరగడానికి వీలు లేదని, ప్రజను రెచ్చగొట్టే ప్రయత్నం చేయకూడదని, సంయమనంతో వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీనివాస రావు పాల్గొన్నారు.

సూర్య
విశాఖపట్నం మంగళవారం 21 మే 2024

# ఈనెల 24వ తేదీ నుండి ఇంటర్ సప్లై పరీక్షలు

### గుంతల రోడ్లతో ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు



అనంతపురం మే 20 మేజర్ న్యూస్ ఆనందపుర మండలం ఆనందపురం మండలంలో నీల కుండీల నుండి శిర్లపాలెం వెళ్లే రోడ్డు వాహనదారులకు నరకప్రాయంగా మారింది రోడ్డుపై ప్రయాణికులు వెళ్లాలంటే ఇబ్బంది పడుతున్న వాహనదారులు, అనేక సమావేశాలలో, ఫిర్యాదులు చేసిన పట్టించుకోని అధికారులు నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్లో అధిక ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ సంబంధించి అధికారులు మాత్రం ఎటువంటి చలనము లేదు ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్లకు మరమ్మతులు చేయవలసిందిగా ప్రజలు కోరుకుంటున్నారు

### ఇన్చార్జి డిఆర్ఓ కేశవ నాయుడు.

పార్వతీపురం, మే 20, మేజర్ న్యూస్.. మార్చి 24వ తేదీ నుండి జూన్ 7వ తేదీ వరకు ఇంటర్మీడియట్ మొదటి ద్వితీయ సంవత్సర సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నట్లు సంబంధిత అధికారులు ఏర్పాటులను పక్కాగా చేపట్టి పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఇంచార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి జి కేశవరావు నాయుడు స్పష్టం చేశారు. సోమవారం ఉదయం కలెక్టర్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ముందుగా జిల్లా వ్యాప్తంగా పరీక్షకు హాజరైన విద్యార్థుల సంఖ్య నిర్వహించే కేంద్రాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలు అయినా త్రాగునీరు, వైద్య సహాయము, నిరంతర విద్యుత్తు పరీక్ష రాసేందుకు అనువైన కుర్చీలు టేబుళ్ల తదితర అంశాలను సమకూర్చాలని ఎక్కడ విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 17 కేంద్రాల్లో పరీక్ష నిర్వహించినట్లు మొదటి ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ఉదయం సాయంత్రం మేరకు ఒకే రోజులో పరీక్షలు చేపడతామని తెలిపారు. మొదటి సంవత్సర విద్యార్థులు ఉదయం 9 గంటల నుండి 12: 00 వరకు ద్వితీయ సంవత్సర విద్యార్థులకు మధ్యాహ్నం 2.30 గంటల నుండి 5.30 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షా కాలంలో విద్యార్థులకు ఇబ్బంది లేకుండా ఆర్టీసీ సమయం అనుకూలంగా బస్సులను అందుబాటులో ఉంచాలని అలాగే పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉన్నందున పోలీస్ శాఖ ఎటువంటి ఇబ్బందికర పరిస్థితి తల ఎత్తకుండా అప్రమత్తం చేయాలని పరీక్ష పత్రాలను కేంద్రాలకు చేరవేసే క్రమంలో పోస్టల్ అధికారులు అప్రమత్తం కావాలని సూచించారు. సమావేశంలో ఇంటర్మీడియట్ జిల్లా అధికారిని డి మంజుల వీణ ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



### సతీ సమేతంగా భ్రమరాంబ మల్లికార్జున స్వామి సన్నిధిలో అవంతి




భీమునిపట్నం, మే 20, మేజర్ న్యూస్ : మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అయిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు సతీ సమేతంగా శ్రీశైలం లో కొలువైన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి ని దర్శించుకొని వేద పండితులు మంత్రోచ్చారణ లో స్వామి వారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

### పట్టణ సీఐ కాంతి కుమార్

నర్సీపట్నం, మే 20, మేజర్ న్యూస్ : పట్టణంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని నర్సీపట్నం పట్టణ సీఐ కాంతి కుమార్ హెచ్చరించారు. సోమవారం పట్టణంలో సాయుధ బలగాలతో పాటు పట్టణ పోలీసులు భారీ ఎత్తున కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ కాంతి కుమార్ మాట్లాడుతూ, నర్సీపట్నంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని, అదే ప్రశాంతత కొనసాగేలా ప్రజలు సహకరించాలని కోరారు. ఎన్నికల కౌంటింగ్ ముగిసే వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని, అంతవరకు పట్టణంలో 144 సెక్షన్, మరియు సెక్షన్ 30 అమలులో ఉంటాయన్నారు , అందువల్ల ఎక్కువమంది ఒకే చోట గుమిగూడి ఉండకూడదన్నారు. శాంతి భద్రతలకు ఎటువంటి విఘాతం కలిగించకుండా ప్రజలందరూ చట్టానికి లోబడి ప్రవర్తించి పోలీసులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చర్యలు



తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ లు సుధాకర్, ఉమామహేశ్వరరావు, కేంద్ర బలగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### విమానాశ్రయ నిర్మాణాన్ని వేగవంతం చేయాలి

**ఎయిర్పోర్టు పనులను పరిశీలించిన**
**చీఫ్ సెక్రటరీ డాక్టర్ కె.ఎస్. జవహర్రెడ్డి**



విజయనగరం బ్యూరో మే 20(మేజర్ న్యూస్):భోగాపురం విమానాశ్రయ నిర్మాణ పనులను వేగవంతం చేసి, నిర్ణీత సమయానికి పూర్తి చేయాలని, రాష్ట్రప్రభుత్వ ఛీఫ్ సెక్రటరీ డాక్టర్ కెఎస్ జవహర్ రెడ్డి ఆదేశించారు. భోగాపురం అంతర్జాతీయ గ్రీన్ ఫీల్డు విమానాశ్రయ నిర్మాణ పనులను ఆయన సోమవారం పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న ఎయిర్పోర్టు టెర్మినల్ భవనం, రన్వే, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ సెంటర్ భవనాలు, ఇతర నిర్మాణ పనులను ఆయన సందర్శించారు. ఎయిర్పోర్టు ప్లాన్లను పరిశీలించారు. నిర్మాణ పనులకు సంబంధించిన అంశాలను జిఎంఆర్ ప్రతినిధులు వివరించారు. ఇప్పటివరకు జరిగిన పనులపట్ల జవహరరెడ్డి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో జిల్లా జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, ఆర్డిఓ ఎంవి సూర్యకళ, తాశీల్దార్ శ్యామ్ ప్రసాద్, జిఎంఆర్ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్టు లిమిటెడ్ సిఇఓ మనోమయ్ రాయ్, ప్రాజెక్టు హెడ్ బిహెచ్.ఎ.రామరాజు, ఇతర ప్రతినిధులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## పశువుల అక్రమ రవాణాపై కఠిన చర్యలు.

### జిల్లా పోలీస్ ఎస్పీ విక్రాంత్ పాటిల్.

పార్వతీపురం మే 20 మేజర్ న్యూస్.. పశువుల అక్రమ రవాణా నిరోధించేందుకు పోలీస్ శాఖ కంకణబద్ధం అయినట్లు ఇకమీదట జిల్లా వ్యాప్తంగా ఎక్కడైనా పశువుల, కళేబాల అక్రమ రవాణా జరిగితే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. నియంత్రణ చర్యల్లో భాగంగా జిల్లా నోడల్ అధికారిగా దిశ డిఎస్పి ఎస్.ఆర్ హర్షితను నియమించి ఆ మేరకు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో ఎక్కడైనా ఈ పార్టీ సంఘటనలు తరలింపు వ్యవహారాలు చోటు చేసుకుంటే సమాచారం అందించేందుకు 8977519102 మొబైల్ నెంబర్ కు తెలియజేయాలని సూచించారు. నిబంధనల మేరకు రవాణా కాకుండా అతిక్రమించి వ్యాపారులు ఇతరులు అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆ ప్రకటనలో హెచ్చరించారు.

### ఘనంగా తలారీ శ్రీ సత్యవమ్మ పేరంటాలు జాతర



లక్కవరపుకోట మే )మండలం లోని ఎల్ కోట తలారీ గ్రామం లో ఎల్ కోట మండల వైసీపీ పార్టీ అమ్మగారు అయిన శ్రీ సత్యవమ్మ పేరంటాలు జాతర సోమవారం వైభవంగా నిర్వహించారు వేదపండితుల అద్వర్యం లో కుటంబసభ్యులు సత్యవతమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు ప్రత్యేక భజనలు కోలాట ఆటలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వాహకులు ఏర్పాటు చేశారు అలాగే ఉచిత మెడికల్ క్యాంప్ రక్తదాన శిబిరం ఏర్పాటు చేసారు మధ్యాహ్నం 3 వేల మందికి అన్నదానం కార్యక్రమం ద్వారా ప్రసాద పంపిణీ చేసారు ఈ కార్యక్రమ లో గుమ్మడి సత్యన్నారాయణ రామకృష్ణ లతో పాటు కుటంబసభ్యులు వైసీపీ పార్టీ ముఖ్య నాయకులూ పాల్గొన్నారు

### దివ్యాంగుల పిల్లలను గుర్తించేందుకు సర్వే



గరుగుబిల్లి, మే 20, మేజర్ న్యూస్: పార్వతీపురం మన్యం జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు మండల విద్యాశాఖ అధికారి నాగిరెడ్డి నాగభూషణరావు సూచనలు మేరకు 18 సంవత్సరాల లోపు దివ్యాంగుల పిల్లలను గుర్తిం చేందుకు సర్వేచేయడం జరుగుతుందని మండల కేంద్రంలోని భవితకేంద్రం ఐ సి ఆర్ పి లు యర్రా వీర్రాజు, విజయలలితలు, పేర్కొన్నారు. మండల కేంద్రంలోని అంగన్వాడికేంద్రాల్లో సోమవారం 18 సంవత్సరాలలోపు దివ్యాంగులు పిల్లలను గుర్తించేందుకు సర్వే నిర్వహించారు. ఈసందర్భంగా ఐ సి ఆర్ పి లు వీర్రాజు, విజయలలిత లు మాట్లాడుతూ దివ్యాంగుల పిల్లలను గుర్తించేందుకు మండల కేంద్రంలో సర్వే నిర్వహించామన్నారు. సర్వే కార్యక్రమంను వచ్చేనెల 8వతేది వరకు నిర్వహించడం జరుగు తుందని తెలిపారు.

## 13 సంవత్సరాల తరువాత గెద్దపేట రాజ్యలక్ష్మి అమ్మవారి ఊరీ పండగ

**రాజకీయాలకు అతీతంగా పండగ**
**నిర్వాహణ-మంచినీరు,పారిశుధ్యంకి చర్యలు.**

పద్మనాభం,మే20, మేజర్ న్యూస్: మండలంలో గెద్దపేట గ్రామం ప్రారంభంలో కొలువుదీరిన రాజ్యలక్ష్మి గ్రామ దేవత అమ్మవారి ఊరీ పండగను ఈనెల22 నుండి 24 వరకు నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు జి.సూరినాయుడు,గెద్దప్రసాదు,కోండ్రోతు శ్రీను, తెలిపారు. ఈ ఉత్సవానికి ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే లక్షలది రూపాయలతో విద్యుత్ కాంతులు, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. అయితే 13 ఏళ్ల





తరువాత ఈ పండగను చేయడంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 22న అమ్మవారి తొళెల్ల ఉత్సవం,23న అమ్మవారి అనుపోత్సవం జరుగుతుందని చెప్పారు. ఇప్పటికే అమ్మవారి ఆలయమే కాకుండా రామాలయంతో పాటు అన్ని ఆలయాలకు రంగువేసి ముస్తాబు చేసారు. చాలా కాలం తరువాత పండగ తేవడంతో బారీగా రానున్న బందువులకు, చుట్టాలకు మంచినీరు ఇబ్బంది రాకుండా, అలాగే ఎప్పటికపుడు పారిశుధ్య పనులు చేయడానికి అన్ని చర్యలు తీసుకున్నారని సర్పంచ కె.లక్ష్మణరావు చెప్పారు. అలాగే కరెంటు సమస్య లేకుండా చేసినట్లు ఆయన అన్నారు.ఈ ఉత్సవం విజయవంతం కావడానికి ప్రజలు సహకరించాలని ఉత్సవ కమిటీ కోరింది.

### ఎన్నికల ఫలితాలు వచ్చేవరకు సెక్షన్ 144 అమలు .



**కే కోటపాడు, మే 20, మేజర్న్యూస్:**ఎన్నికల ఫలితాలు వెలువడే జూన్ 4వ తేదీ వరకు సెక్షన్ 144 అమలులో ఉంటుందని ప్రజలందరూ గమనించాలని కే కోటపాడు మండల పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ డి. లక్ష్మీనారాయణ కోరారు. నలుగురు కంటే ఎక్కువ వ్యక్తులు గుమ్మిగూడి ఉండరాదన్నారు. శనివారం స్థానిక విలేకరులతో ఈ మేరకు ఆయన మాట్లాడారు. 144 సెక్షన్ అతిక్రమించి ఎవరైనా నడుచుకున్నట్లయితే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోబడతాయని గ్రామాల్లో పోలీస్ సిబ్బందికి ప్రజలు సహకరించాలని లక్ష్మీనారాయణ కోరారు.

## పార్టీ నుండి తొలగించే అధికారం ఆయనకు లేదు

### నిబద్ధతగల కార్యకర్తగానైనా కొనసాగుతా. సురగాల...

పార్వతీపురం మే 20 మేజర్ న్యూస్.. జాతీయ బిజెపి పార్టీ నుండి తనను తొలగించే అధికారం మన్యం జిల్లా పార్టీ అధ్యక్షులు ద్వారపూడి శ్రీనివాసరావుకు లేదని తనను ప్రశ్నించే హక్కు అలా అని భారతీయ జనతా పార్టీకి క్రియాశీల సభ్యునిగా నిబద్ధతగల కార్యకర్తగా ఉన్నానని ఎక్కడా ఎటువంటి పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టలేదని కేవలం వ్యక్తిగత కక్షలతో తనను అవమానించడానికి జిల్లా పార్టీ అధ్యక్షుడు ద్వారపూడి శ్రీనివాసరావు కొట్రపూరితంగా విలేకరుల సమావేశంలో తనను సస్పెండ్ చేసినట్లు ప్రకటించుకున్నారని అధిష్టానం దృష్టిలో అది చెల్లదని అన్నారు. సోమవారం తన నివాసంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి తాను రాష్ట్ర బిజెపి ఎస్సీ మోర్చా మీడియా కార్యదర్శిగా తనకు అప్పగించిన బాధ్యతలను సక్రంగా నెరవేరుస్తున్నానని అలా కాకుండా వ్యక్తిగత కక్షలతో పార్టీ అధ్యక్షులు తనపై బురద చల్లి అవాకులు చవాకులు పలుకుతున్నారని అది ఆయనకు తగదని తనను సస్పెండ్ చేసే అధికారం ఆయనకు ఎక్కడదని ప్రశ్నించారు. వ్యక్తిగతంగా వైరాలు ఉంటే పార్టీని పక్కనపెట్టి చూసుకోవాలే తప్ప పార్టీ ప్రయోజనాలను తాకట్టు పెట్టకూడదని హితవ్ పలికారు.



ఇటువంటి కార్యక్రమాలకు తాను కూడా పూలుకుంటే ఆ పెద్దమనిషి ఎక్కడికి పోతారని హెచ్చరించారు. ఇప్పటికైనా తన పరిమితులు గుర్తుతెరిగి బాధ్యతతో ఉండాలని లేని పక్షంలో తన నుండి కూడా వైఖరి మారుతుందని తెలిపారు. ఆయనతోపాటు బిజెపి పట్టణ నాయకులు రాగోలు దుర్గారావు ఉన్నారు.

### తాగునీటి కోసం ఖాళీ బిందెలతో నిరసన.



దుంబ్రిగుడ, మే 20 మేజర్ న్యూస్ :- తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరుతూ పోతంగి పంచాయితీ సంతవలస గ్రామస్తులు సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఖాళీ బిందెలతో నిరసన ఆందోళన చేపట్టారు. గ్రావిటీ పథకాన్ని పునరుద్ధరించి తక్షణమే తాగునీటి సౌకర్యం కల్పించాలని పెద్ద ఎత్తున మహిళలు, గ్రామస్తులు నినాదాలు చేశారు. గ్రామంలో నిర్మించిన గ్రావిటీ పథకం గత కొద్ది రోజులుగా మరమ్మతుకు తాగునీటి సరఫరా కాకపోవడంతో మంచినీటి కోసం తీవ్ర అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఎండల తీవ్రత అధికంగా ఉండటంతో చాలా ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. తక్షణమే సమస్య పరిష్కరించాలని లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని గ్రామస్తులు హెచ్చరించారు. అనంతరం స్థానిక ఎంపీడీవో కు గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామస్తులు ,మహిళలు పాల్గొన్నారు.

### సేంద్రియ వ్యవసాయానికి మూగజీవాలే మేలు.



**కే కోటపాడు, మే 20, మేజర్న్యూస్:**సేంద్రియ వ్యవసాయానికి గొర్రెల మందలు కాయడం పట్ల రైతులు మక్కువ చూపిస్తున్నారు. రసాయనకేరువులు కంటే చౌకగా ప్రకృతి సిద్ధంగా లభించే గొర్రెలు మేకల మందలను పొలాల్లో కాపు కాయిస్తున్నారు. కాపు కాసే వారికి సరిపడే బియ్యం నిత్యవసర వస్తువులు తో పాటు 200 నుండి 500 రూపాయలు ఇస్తే గొర్రెల పెంపకం దారులు సంతృప్తి చెందుతున్నారు. దీంతో పలు రైతులు గొర్రెలు మందలను తమ పొలాల్లో కాపు కాసేందుకు సిద్ధపడుతున్నారు.

## లైసెన్స్ డీలర్ల వద్ద పత్తి విత్తనాలు కొనుగోలు చేయాలి

### వ్యవసాయ అధికారి వి వెంకటయ్య

రామభద్రపురం మేజర్ న్యూస్ రైతులు పత్తి విత్తనాలు లైసెన్స్ ఉన్న డీలర్లు వద్దకొనుగోలు చేయాలని మండల వ్యవసాయ అధికారి వి వెంకటయ్య కోరారు సోమవారం వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ దళారుల నమ్మి రైతులు మోసపోవద్దని ఆయన సూచించారు అలాగే విత్తనాలకుకొన్న రైతులు విధిగా రసీదు పొందాలని ఆయన తెలిపారు గడ్డిపిక్క పత్తి విత్తనాలు సాగు చేయడం చట్టరీత్య నేరమని ఎవరైనా ఆ రకమైన విత్తనాలు సాగు చేస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు బీట్ టు విత్తనాలు సాగు చేయాలని సూచించారు అలాగే ఈ ఏడాది 750 కింటాలు వరి విత్తనాలు తెప్పించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు ఎం టి 11 21 550 కింటాలుసోనమసూరు బిపి టి 32 91 వంద క్వింటాలు సాంబ మసూరు బిపిటి 52%శీ%4 50 క్వింటాల్ తో పాటు మరో 50 కింటాలు కొత్త రకం విత్తనాలు సిద్ధం చేయునట్లు ఆయన తెలిపారు అలాగే 50% రాయితీపై పచ్చి రొట్టి ఏరువులు రాయితీపై సరఫరా చేయునుమని ఆయన తెలిపారు ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ ప్రతినిధి కొండలరావు పాల్గొన్నారు

### 48 వ వార్డు లో పర్యటించిన కె కె రాజు

అక్కయ్యపాలెం, మే 20,మేజర్ న్యూస్ విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు 48 వార్డు ఇందిరానగర్-1 ప్రాంతంలో ఈరోజు వార్డు పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు అక్కడ జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నీలి రవి, కర్రి రామా రెడ్డి, వసంతల అప్పారావు, పి.పద్మ,జూన్సన్ తదితరులు పాల్గొన్నారు.



### 13 సంవత్సరాల తరువాత గెద్దపేట

## రాజ్యలక్ష్మి అమ్మవారి ఊరీ పండగ

**రాజకీయాలకు అతీతంగా పండగ నిర్వాహణ**
**మంచినీరు,పారిశుధ్యంకి చర్యలు**

పద్మనాభం,మే20, మేజర్ న్యూస్: మండలంలో గెద్దపేట గ్రామం ప్రారంభంలో కొలువుదీరిన రాజ్యలక్ష్మి గ్రామ దేవత అమ్మవారి ఊరీ పండగను ఈనెల22 నుండి 24 వరకు నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు జి.సూరినాయుడు,గెద్దప్రసాదు,కోండ్రోతు శ్రీను, తెలిపారు. ఈ ఉత్సవానికి ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే లక్షలది రూపాయలతో విద్యుత్ కాంతులు, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. అయితే 13 ఏళ్ల తరువాత ఈ పండగను చేయడంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 22న అమ్మవారి తొళెల్ల ఉత్సవం,23న అమ్మవారి అనుపోత్సవం జరుగుతుందని చెప్పారు. ఇప్పటికే అమ్మవారి ఆలయమే కాకుండా రామాలయంతో పాటు అన్ని ఆలయాలకు రంగువేసి ముస్తాబు చేసారు. చాలా కాలం తరువాత పండగ తేవడంతో బారీగా రానున్న బందువులకు, చుట్టాలకు మంచినీరు ఇబ్బంది రాకుండా, అలాగే ఎప్పటికపుడు పారిశుధ్య పనులు చేయడానికి అన్ని చర్యలు తీసుకున్నారని సర్పంచ కె.లక్ష్మణరావు చెప్పారు. అలాగే కరెంటు సమస్య లేకుండా చేసినట్లు ఆయన అన్నారు.ఈ ఉత్సవం విజయవంతం కావడానికి ప్రజలు సహకరించాలని ఉత్సవ కమిటీ కోరింది

## ఇసుక రీచ్లును పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జీలాని సమూన్



శ్రీకాకుళం, మే 20 మేజర్ న్యూస్ : గౌరవ సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్ని జిల్లాల కలెక్టర్లకు వారి వారి జిల్లాలో ఎటువంటి ఇసుక అక్రమ త్రవ్వకాలు మరియు రవాణా జరగకుండా చూడవలెనని అదే విధంగా ప్రజల నుండి ఇసుకపై వచ్చే ఫిర్యాదులను పరిశీలించి వాటిపై తగిన చర్యలు తీసుకోవలసినదిగా అందుకుగాను జిల్లా స్థాయి ఇసుక కమిటీ డిఎల్ఎస్సి లో గల అధికారులను తనిఖీ మరియు విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాల్సిన అదేవిధంగా తనిఖీ నివేదిక మరియు తీసుకున్న చర్యలు వివరములు ప్రతి వారం ప్రభుత్వానికి ఇవ్వవలసినదిగా ఉత్తర్వులు ఇచ్చి ఉన్నది అందులో భాగంగా మొట్టమొదటిగా తేదీ 20 5 2024 న జిల్లాలో గల శ్రీకాకుళం మండలం కిల్లిపాలెం మరియు హయతినగరంలో గల ఇసుక రీచ్ లను జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జీలాని సమూన్ వారితో పాటు మిగిలిన అధికారులు ఎస్పీ, డి.పి ఓ, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారి, ఆర్డీవో శ్రీకాకుళం ఈ ఈ ఇరిగేషన్ జిల్లా భూగర్భ జల శాఖ అధికారి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారి మైన్స్ అధికారులు శ్రీకాకుళం మండల తాసిల్దారు మరియు ప్రాంతీయ రవాణా శాఖా, అధికారి వారు హాజరై సదరు తో ప్రదేశములను పరిశీలించగా అక్కడ తనిఖీ సమయమున ఎటువంటి ఇసుక త్రవ్వకాలు, రవాణా లేవని గుర్తించారు.

### ఇండోర్ స్టేడియంలో 1000 చెల్లించి షటిల్ ఆడుకోవచ్చు.

**-చీఫ్ కోచ్ ఎల్.వి. రమణ.**

పరవాడ, మే 20, మేజర్ న్యూస్ :మండలంలో గల గొర్లీవానిపాలెం పంచాయితీలో జేఎన్ఎంయుఆర్ఎం కాలనీకి సమీపంలో రాష్ట్ర క్రీడా శాఖ నిధులతో నిర్మించిన ఇండోర్ స్టేడియంలో 1000 కాషన్ డిపాజిట్ చెల్లించి ఆడుకోవచ్చని చీఫ్ కోచ్ ఎల్.వి. రమణ సోమవారం ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. డిపాజిట్ చెల్లించిన తర్వాత ప్రతి నెల 800 మాత్రమే చెల్లించాలని తెలిపారు. గతంలో కాషన్ డిపాజిట్ 2000 వేలు, నెలవారి రుసుము 1000 ఉండేదని ఆ ధరలను స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (శాప్) తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కావున స్టేడియం పరిసర ప్రాంతాల క్రీడాకారులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 9963177814 నంబర్ను సంప్రదించాలని తెలిపారు. నగదును చెల్లించే ప్రతి క్రీడాకారుడు క్యూఆర్ కోడ్ పద్ధతిలో నేరుగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఖాతాలో జమ చేయవలసి ఉంటుందని తెలిపారు.